# జమ్మిపూలు



## సమ్మెట ఉమాదేవి

# JammiPoolu

(An anthology of short stories)

First Edition : 2020

© Authors

Copies: 1000
Book price : Rs. 160/- $10

For Copies :

Sammeta Umadevi
C|o Sri BD Krishna, H.No 3-2-353,
2nd Floor , Swamy Vivekananda Street,
RP Road, Secunderabad-500003
Mobile No : 98494057
Email: sammetaumadevi@gmail.com

&
All Leading Book Shops

Cover Design

D.T.P. & Type Setting
Pukkalla Ramakrishna

Published By

# కథా సరళి


| | |
|---|---|
| ద్యాలి | 16 |
| జమ్మిపూలు | 24 |
| మనసు నిండింది | 32 |
| గంసీ | 40 |
| రెడపంగి కావేరి | 50 |
| బతుకుబాట | 62 |
| ఊరి ఉమ్మడి సిరి | 72 |
| బొండ్రాయి | 87 |
| సర్వేంద్రియాణాం లోపం ప్రధానం | 96 |
| మైసమ్మత్తో..! | 104 |
| దశ్మి | 114 |
| బంధం | 123 |
| సంతకం | 132 |
| ఖేల్ షురూ! | 134 |
| సూరిగాడు బళ్ళో చేరాడు | 143 |

# ద్వాలి

గుండెల్లోని గుబులు బయటకు తెలియనియ్యకుండా రోజంతా పని మంత్రం వేసుకుంటూ తానో యంత్రమవుతుంటుంది ద్వాలి. ఆ రోజూ అంతే. బస్తాల్లోకి  పత్తి తొక్కించి అలసిపోయి వచ్చింది. పిల్లలకు జొన్నరొట్టెలు చేసిపెట్టింది. వంటిల్లు సర్దడానికి వెళ్ళబోతుంటే వాకిట్లో ఎవరో వచ్చిన అలికిడయి.. ఎవరా అని చూసింది. నిలువెత్తు ఆ మనిషి హేమ్లా.. మొహమాటంగా గుమ్మంలో నిల్చుని ఉన్నాడు.

ఉలిక్కిపడిన ఆమె గుండెలో ఏదో అలజడి. "దా కూసో!' అన్నది. పరాయివాడిలా ఒక నిముషం మోమాటంగా నిలబడి అంతలోనే మహా పౌరుషంగా వచ్చి కూర్చున్నాడు.

'పిల్లలను చూడాలనిపించిందా ఈయనకు. అయినా రోజూ ఆడనో ఈడనో చూస్తూనే వున్నడు కదా!' మనసులో అనుకుని లోనికి వెళ్ళిపోయింది. బయటివాళ్ళు వస్తే ఇచ్చినట్లు మంచినీళ్ళ గ్లాసు తీసుకెళ్తుంటే ఆమె గుండెచప్పుడు ఆమెకే వినిపిస్తున్నది. బహుశా అతని మానసిక పరిస్థితి ఆమెలాగే వున్నదేమో గ్లాసు అందుకుని గటగట తాగేశాడు.

'పంచాయితీ ప్రెసిడెంట్ బానోతు హేమ్లా అంటే ఆ మండలంలోనే తెలియని వారుండరు. అట్లాంటిది ఇప్పుడేంటి నా ఇంటికి నేను వస్తే నాకే నోటమాట రావడం లేదేమిటి?' తనకు తానే ఆశ్చర్యపోయాడు. అంతలోనే 'అసలు ఇది నా ఇల్లేనా? అవును నా ఇల్లే. నాకు నేనే దూరం చేసుకున్న నా ఇల్లే!" మనసులో అనుకున్నాడు.

సోని వెళ్ళి నాయన పక్కన కూర్చున్నది. ఆమె చేతిని తన చేతిలోకి తీసుకుని.. "మంచిగా చదువుతున్నవా బిడ్డా?" అన్నాడు. "ఆ మంచిగనే చదువుతున్న నాయినా" తండ్రి ఇంటికి వచ్చినందుకు సంబరంగా వున్నది

సోనికి. అంతలోనే మాంగ్యా వచ్చాడు. తండ్రిని చూసి ఆనందం, భయం రెండూ కలిగాయి."ఇటు రా!" అన్నాడు. దగ్గరకు వెళ్ళగానే వాడి తలనిమిరాడు. ఉబికివస్తున్న కన్నీళ్ళని ఆపుకున్నాడు తాను వచ్చిన పని గుర్తుకువచ్చి తమాయించుకుని..

"ద్వాలీ! నీతో జర మాట్లాడాలె. ఇటు వచ్చి కూర్చో" పిలిచాడు. ద్వాలి వెళ్ళి ఎదురుగా కూర్చున్నది.

"నీకు తెలుసుగదా! తొందరలోనే ఎన్నికలు వడుతున్నాయి. సుట్టుపక్కల నాలుగూర్లకు ఇప్పటికి రెండుసార్ల సంది నేనే పంచాయితీ ప్రెసిడెంట్‌ని. ఇకముందు కూడా నన్ను కాదనేటోడు లేదు కానీ పాడుబడ్డ సర్కారు, రూల్స్ మార్చిపారేసింది. ఇప్పుడు ఈ పంచాయితీ సీట్ ఆడోళ్ళకేనంట." విషయం కొద్దికొద్దిగా అర్థం అవ్వసాగింది ద్వాలికి..

"నేను గిన కాదంటే పోటీ చేస్తానికి మస్తుమంది వాళ్ళ భార్యలను కూతుళ్ళను నిలవెడ్తానికి చూస్తున్నరు. అందరేమో గదేంది మన ద్వాలి బాయి ఉండంగా ఎవ్వళ్ళనో నిలవెట్టుడేంది అంటున్నరు."

ద్వాలికి ఇది పూర్తిగా కొత్త విషయం. కానీ ఎక్కడా తొట్రుు పడలేదు. ఆమె మనసులో ఆలోచనలు వేగంగా పరుగెత్తాయి. అతనిపుడు ఎన్నికలలో నిలబడడానికి  ఏ మాత్రం వీలులేదు. కానీ తానూ నిలబడి గెలిస్తే అతను ఇంచుమించు పదవిలో ఉన్నట్టే.. 'ఓహో ఇందుకన్నమాట వచ్చింది.' అన్నట్లుగా అతనివంక చూసింది.

ద్వాలి చూపులలో ఏమి కనబడిందో ఒకసారి తలవంచుకున్నాడు. మళ్ళీ అటూఇటూ చూస్తూ.. "ఎన్నికల తేది ఇయ్యాల్నో రేపో సెబుతారంటా. నామినేషన్ కాయితాలు దెస్తా. మనోళ్ళంత ఎంటొస్తరు. అందరితోని కూడి పొయ్యి నువ్వు ఆడ నామినేషన్ కాయితం బెట్టుడు వరకే.. ఆటెన్క నువ్వు గెలుసుడు అంతా నేనే చూసుకుంట. జరంత నేను పిలిసినప్పుడల్లా ఒక నాలుగు దినాలు తిరిగినవంటే.. అందరూ మనోళ్ళే..  మనోళ్ళ ఓట్లన్నీ మనకే వడుతయి. నువ్వు గెలిసినవనుకో ఇక మనకు తిరుగేముంటది?" కాస్త హుషారుగా అన్నాడు.

ద్వాలి నోరువిప్పింది."గింత అనుభవమున్నోడివి. నీ పాత జెండాతో గెలుస్తాననే అనుకుంటున్నావా.."?

"ఏంది ఎందుకు గెలువం?" పౌరుషంగా అన్నాడు

"అయిదేళ్ల క్రితం నువ్వు ఏ జెండా బట్టుకున్నవో  అది ముఖ్యం గాదు.. నువ్వు మందికోసం ఏమిచేసినవో గది కావాలె..

నువ్వు ఏ రంగు జెండా పట్టుకుని గెలిసినవో ఆ జెండా, ఆ పార్టీ ఇప్పుడు

# జమ్మిపూలు

హారిత వర్ణపు తివాచేదో నేలను పరిచినట్లు వరి చేను పచ్చందనాల వెలిగిపోతున్నది. అమ్మకొంగుతో ఆడుకునే పసిపిల్లల్లా.. తెల్లని కొంగలు గుంపులుగుంపులుగా వచ్చి వాలి, ఎగసీ.. సందడి చేస్తున్నాయి. నూలు పోగులు విచ్చులు కట్టి గులాల్  రంగులో ముంచినట్లు.. గులాబీ రంగులో విరబూసిన జమ్మిపూలు సోయగాలు పోతున్నాయి. పువ్వు మధ్యలో  పసుపు అద్దినట్లున్న పుప్పొడి.. జమ్మిపూలకు మరింత శోభనిచ్చింది. కొన్ని తెల్లని రంగులో పూసి నడుమ పసుపువన్నె పుప్పొడితో తెలి నక్షత్రాలలా వున్నాయి.  సన్నని ఆకుల సరాలమధ్య కొసదేలిన ముళ్ళ నడుమ సురక్షితమయిన కుటుంబసభ్యుల నడుమ వున్న కన్నెపిల్లల్లా .. నవకాలు పోతున్నాయి.

ఎవరో సహజంగా అమర్చిన కంచెలా తమ చేను చుట్టూ అక్కడొకటీ ఇక్కడొకటీ వున్న జమ్మిచెట్ల అందాలను చంప్లీ మెచ్చుకునేదాకా వాల్యా గమనించనేలేదు. అడవుల చుట్టూ తిరిగే అతనికి బలంగా పెరిగిన తుమ్మచెట్లు, బాగా ముదిరిన వెదురు గుబుర్లు, సరుగుడు పొదలు, కంచెల కట్టుబడికి అవసరమయిన తూటికాడ పొదలు ఇవే తెలుసు. బాగా పెరిగిన సుబాబులను ఎప్పుడు ఎక్కడ ఎంతకు అమ్మవచ్చు? వెదురు, జిట్టరేగడి, వేప, మామిడి ఎప్పుడు కొట్టెయ్యొచ్చు? ఎట్లా అమ్ముకోవచ్చు? ఇవే బాగా తెలుసు కానీ.. ఏ చెట్టుకు ఏ పూవు పూసిందో? అది ఎంత అందంగా వుందో అతనికి పట్టదు. చంప్లీ చూపులన్నీ జమ్మిపూల అందాల మీద.. ఊరిలోని పోకిరిగాళ్ళ చూపులన్నీ చంప్లీమీద.. చంప్లీ ఎటు నడుస్తున్నా ఆమె వీపును గుచ్చుకుంటున్న చూపులు.. ఆమెను రోజురోజుకు అలజడికి గురి చేస్తున్నాయి.

కంచెల కట్టుబడి కోసం చెట్లు నరకడానికి నడిరాత్రి బండి కట్టుకుని వెళు _ంటాడు వాల్యా. ఆ మసక వెన్నెల్లో కావలసిన చెట్లు నరికి కట్టలుగట్టి బండి

మీద వేసుకుని బయలుదేరేసరికి సూరీడు తూరుపున ఉదయించే సమయం.. వాల్యా తూరుపు గూడెం చేరే సమయం ఒక్కటే అవుతుంది. ఇక స్నానం కానిచ్చి ఓ ముద్ద తిని మళ్ళీ పొరుగూర్లకు బయలుదేరుతాడు. అంతక్రితం బేరం కుదుర్చుకున్న ఊర్లకు వెళ్ళి కంచె కట్టి వస్తాడు. అవసరాన్ని బట్టి వెళ్తూవెళ్తూ ఒకరిద్దరిని తీసుకెళతాడు కూడా. వ్యవసాయ పనులున్న రోజున వ్యవసాయపు పనులు.. కాస్త విరామం దొరికితే కంచె కట్టుబడి పనులు.. విశ్రాంతన్నది ఎరుగడు వాల్యా.

చంప్లీకీ, వాల్యాకీ పెళ్ళయి అప్పుడే ఏడాది దాటింది. నిరంతర కాయకష్టాల నడుమ పెరిగిన అతనికి పెళ్ళి అనే వేడుక, గొప్ప అనుభూతులనిచ్చింది. తన చెల్లెళ్ళని అత్తారింటికి పంపాక బోసిపోయిన ఇంటికి వెన్నెల వచ్చినట్లుగా చంప్లీ రాక అతని మనసునూ, ఇంటినీ వేయివెలుగుల నింపింది. ఆ పూలనో ఈ పూలనో ఎందుకు పొగుడుతుందోగానీ.. అసలు చంప్లీనే మహా అందగత్తె. చంప్లీ సిగ్గుపడితే మల్లెమడుగు చెరువులో విరిసిన నీలి కలువపూవులా వుంటుంది. చంప్లీ నవ్వితే తూరుపు చేలో విరిసిన పత్తి మందారంలా వుంటుంది.

“వాల్యా పెళ్ళాం మహా గొప్ప అందగత్తె!” అని చుట్టుపక్కల తం డాల వాళ్ళంతా మెచ్చుకుంటుంటే మురిసిపోయాడు.

“చంప్లీలాంటి పిల్ల నీకు దక్కడం నీ అదృష్టంరా!” అని పదేపదే నేస్తగాళ్ళు మెచ్చుకుంటూంటే సంబరపడిపోయాడు.

“పిల్ల గుమ్మటంగా వున్నది. మంచిగా చూసుకోరా వాలిరా” సర్పంచ్ సాంబిరెడ్డి అన్న నాడు కొద్దిగా ఇబ్బంది పడ్డాడు. ఇక ఒక రోజూ బుధవారపు వడ్డీలాయిన వెంకటేష్ వచ్చి.. చంప్లీ వంక తేరి పారా చూడసాగాడు. మొహమాటం లేకుండా పక్కనున్న వాళ్ళతో..

“వాల్యాకు సోనాకా తుకుడా దొరికిందని అంటే ఏమో అనుకున్నా.. బాగా గరీబ్‌గాళ్ళ పిల్లయి వుంటది. కట్నాలు ఇచ్చుకోలేక వీనికి ఇచ్చి చేసుంటారు..” అన్నాడు. అతనే కాదు.. “నీకు ఏమిచూసి ఆ పిల్లను ఇచ్చింద్రోగానీ.. అసలు మన తండాలో పడాల్సిన పిల్ల కాదురా..!” అంటూ బంధువులు మొహమాట పడకుండా ముఖం మీదే కడుపుమంట బయట పెట్టుకుంటే.. వాల్యా ముడుచుకు పోయాడు.

“నీకు తగినవాడిని కాను కదా చంప్లీ!” అని అనడం మొదలు పెట్టాడు. అసలు చంప్లీకి తానంటే నిజంగా ఇష్టమో కాదో అని అనుమానపడ్డాడు. అదే అడిగాడు. ఆమె తన మాటలల్లో చెప్పిన మాటలను అబ్బురంగా విన్నాడు.

“కడుపున బుట్టిన బిడ్డలో.. కట్టుకున్న మొగోడిలో.. అందాలు చూడదు

# గంసీ ..!

సందె ముసురుకుంటున్నది. దారి పొడుగునా ఎవరు చేయి చాపి ఆపితే అక్కడ ఆగుతూ అందరినీ ఎక్కించుకుంటూ.. పల్లెలను తండాలనూ దాటుకుంటూ చేలగట్ల నడుమ పల్లెవెలుగు బస్ ప్రయాణిస్తున్నది. పచ్చని పొలాల మధ్య పనులు ముగించుకుంటున్న రైతులు అక్కడొకరూ ఇక్కడొకరూ  కనపడుతున్నారు. ఎటు చూసినా పత్తీ, మిరపా విరగగాసి దారంతా కన్నుల పండుగే.  ఏ ఇంట చూసినా రైతన్నల చేతినిండా ఎడతెగని పనులే. ఈ దారిలో డ్యూటీ  అంటే చాల మందికి మహా విసుగు. కానీ ఈ మారుమూల తండాలనూ, అక్కడి నగరాన్నీ కలుపుతూ మెలికల మెలికల రోడ్డుమీద సాగుతున్న ప్రయాణాన్ని కండక్టర్ జగదీష్ మాత్రం బాగా ఆనందిస్తాడు. ప్రతినిత్యం పల్లెలనుండీ చదువుకునే పిల్లలను కాలేజీలున్న నగరానికి తీసుకురావడం.. నగరాల్లో వుంటున్న పంతుళ్ళనూ ఆరోగ్య సిబ్బందినీ, ఇతర ఉద్యోగులనూ పల్లెలకు చేర్చడం.. గొప్ప క్రతువులా భావిస్తాడు జగదీష్.

బస్ అలాఅలా ముందుకు సాగుతుండగా అల్లంత దూరంలో ఎత్తుగా మలబారు చెట్లు కనపడుతున్నాయి. ఆ మలబారు చెట్ల నడుమ చందనం చెట్లు పెంచుతున్నారు. చందనపు చెట్లంటే అల్లంత దూరంనుండే ఆ చెట్లు సుగంధ పరిమళాలు వెదజల్లుతాయని అనుకున్నాడు. అదేమీ కాదు. అన్ని చెట్లలా అవి మామూలుగానే వున్నాయి. ఆ చెక్క  అరగదీసినప్పుడే దాని పరిమళాలు అని అర్ధమయ్యింది.

ఆ చందనపు తోట దాపునే ఉన్న ఆ తోవలో 'గంసీ' రెండు పెద్ద పెద్ద పత్తిబస్తాలు నింపుకుని బస్ రాక కోసం ఎదురుచూస్తూ నిల్చుని వున్నది. సరిగ్గా చందనపు తోటను సమీపిస్తుండగా.. అలవాటుగా బెల్ కొట్టాడు జగదీష్. కాస్త ముందుగానే బస్ వేగం తగ్గించి పెద్దగా హారన్ ఇచ్చాడు డ్రైవర్. కొంత దూరం పోనిచ్చి ఆమె వున్న చోట బస్ ఆపాడు. ఆమె ఒకింత తంటాలు పడుతూ ఆ

బస్తాలు బస్ ఎక్కించి 'హమ్మయ్యా!' అనుకుని కూర్చున్నది. కొంగుముడి విప్పి టికెట్ డబ్బులు తీసి కండక్టర్‌కి ఇచ్చింది.

తరుచూ అదే రూట్‌లో వస్తూండే జగదీష్‌కి ఆమెను చూడగానే.. చీమా, గొల్లభామ కథ గుర్తుకు వస్తుంటుంది.. యాభయ్యేళ్లు దాటిన గంసీ ఎవరికోసం ఇంత కష్టపడుతున్నదో అర్ధంకాదు. ఆమె శ్రమనూ, తపననూ చూస్తుంటే చాలా ఆశ్చర్యంగా వుంటుంది. ఈ దారిన డ్యూటీ పడ్డప్పుడలా ఆమెని గమనించడం.. అంతో ఇంతో సాయపడడం అలవాటయిపోయింది జగదీశ్‌కి.

ఈ బస్ ఉదయం ఆరింటికి కాదు. నాలుగింటికి పెట్టినా ఆమె ఆ సమయానికి సిద్ధమైపోయి వస్తుంది. గంసీ బస్ ఎక్కగానే ఎందుకో ఉదయపు తూర్పు సూర్యుణ్ణి తన బస్‌లో ఎక్కించుకుని తీసుకెళ్ళి ఆ చేను దగ్గర దింపి.. సాయంవేళ తిరిగి జాగ్రత్తగా తెచ్చి పడమటన దింపేస్తున్నట్లుంటుంది జగదీష్‌కి. తొలిపొద్దుతో పాటుగా ఆమె పనిపాట్లు మొదలవుతాయి. ఎక్కడా అలసట విసుగు కనిపించవు. అలాగని గలగలల కబుర్లూ, నవ్వులూ వుండవు. ఈమేమో తూరుపు సూరీడల్లే వుంటే ఆమెతో పాటు ఎక్కే మరో యువతి.. చందమామల్లే వుంటుంది. ఆ చందమామ ఇపుడు చూలాలు. గంసీ ఆమెను బేటీ.. బేటీ! అనడం వల్ల ఆమె గంసీ కూతురని అర్ధంచేసుకున్నాడు జగదీష్. ఈమధ్య ఎందుకో ఆ అమ్మాయి రావడం లేదు.

గంసీ అప్పుడప్పుడూ.. "బేటా జర సాయంత్రం ఖమ్మం నుండి వచ్చేటప్పుడు యాపీలీలు, అంగూర్ పండ్లు దెచ్చిపెట్టవా? అంటూ ఒక వందరూపాయలు ఇచ్చి కడుపుతో వున్న ఆ అమ్మాయి కోసం పళ్ళు తెమ్మంటుంది. పల్లెలో దొరకని ద్రాక్షపళ్ళు, యాపిల్స్ అప్పుడప్పుడూ సాయంత్రపు ట్రిప్‌లో తెచ్చిస్తుంటాడు జగదీష్.

తోటి కండక్టర్లూ డ్రైవర్లూ.. "అబ్బో ఉద్యోగంతో పాటు ఇట్లా సామాజిక సేవ కూడా చేస్తున్నావా?" అని నవ్వుతున్నా పట్టించుకోడు.

దారంతా ఎన్నో తండాలు. వాటి నడుమ వ్యవసాయం మీదే బతుకుతున్న ఆదివాసీలు.. కొందరు మునగ, వంకాయ, టమాటా, కాలిఫ్లవర్ రామ్‌నగర్ నుండి బయట ఊర్లకు తీసుకెళ్ళి అమ్ముకుంటుంటారు. గంసీ మాత్రం వ్యవసాయ పనులు చూసుకోవడానికి ఈ ప్రయాణాలు చేస్తున్నది. ఆ గంధంతోట దగ్గర బస్ దిగి దూరాన వున్న తన చేనుకు నడుచుకుంటూ వెళ్తుంది. సాయంత్రానికి ఒక రెండుసంచులకు సరిపడా పత్తితీసి,బస్తాలు నింపి.. రోడ్డు వైపుకు మోసి తెచ్చుకుని ఈ పల్లె వెలుగు బస్ కోసం ఎదురుచూస్తుంటుంది. తానుండే రామ్‌నగర్లో దిగి మళ్ళీ ఆ బస్తాలను మరో కిలోమీటర్ దూరం నడిచి ఇంటికి చేర్చుకుంటుంది. బహుషా అక్కడ తన ఇంటికి చేర్చుకున్న పత్తినంతా వారానికోసారి

# బతుకు బాట

దూరం నుండి చూస్తుంటే ఆ తండాలోని ఆ  ఇల్లు చాల అందంగా కనపడుతుంటుంది. అదో అందమయిన ఇల్లు అనడానికి కారణం అది చాలా ఎత్తయిన భవంతి అయినందుకో లేక చాలా ప్రత్యేకమయిన నిర్మాణమయినందుకో కాదు. ఎర్రగా, గుబురుగా విరబూసిన తురాయి పూలచెట్టు ఆ ఇంటి పెరట్లో వుండడమే. డాంబర్ రోడ్డు దాటి మలుపు తిరిగి  తండాలోకి వెళ్తుంటే.. ఆ మట్టి రోడ్డుకు చివరగా అల్లంత దూరాన, ఆ చెట్టు తోరణాలుతోరణాలుగా విరిసి ఎర్రని పూలకొమ్మలుసాచి.. రారా రమ్మని పిలిచే నేస్తమల్లే  కనిపిస్తుంటుంది. కాస్త ఖాళీ దొరికితే చాలు ఆ చెట్టునీడన కూర్చుని ఆ చుట్టుపక్కల నాలుగైదు ఇళ్ళవాళ్ళు పెట్టే ముచ్చట్లు కోలాహలంగా దూరానికి వినపడుతుంటాయి. దాని కొమ్మలకింద తండాలోని పిల్లలంతా చేరి ఆ తురాయి పూలరేకులను  గాలి బుడగలుగా ఊది, ఎదుటివారి బుగ్గలపైనో చేతుల పైనో కొట్టి  టప్‌మని శబ్దం రాగానే కిలకిలా నవ్వుకునే నవ్వులు.. రాలుపూల జల్లులా అనిపిస్తుంటాయి. ఇవాళా అంతే! అక్కడే ఆ చెట్టుకిందే  కూర్చుని బోజ్యానాయక్‌తో ఏదో వాదిస్తున్న ఝూంకి మాటలను చుట్టు పక్కల ఆడవాళ్ళూ  పిల్లలూ, పెద్దలూ కూడా కుతూహలంగా వింటున్నారు.

"అస్సల్కి దేశంల ఎవ్వల్లు దొరకనట్లు నా కొడుకునే బిలుస్తవేంది పిల్లగా! ఐదరబాదంటే ఈడనా ఆడనా.. రాంగ పోంగ ఎక్కంగ దిగంగ ఆనికేమయిన అయితే యెట్లా? అసల్కే నాకున్నోడే ఒక్కడు." ముఖం అటు తిప్పుకుంటూ నిష్టూరమాడింది ఝూంకి.

"అబ్బో నీకుగాంక ఉన్నడు కొడుకు. వాడు ఈడ మందితో జేరి పని బంద్ బెట్టి క్రికెట్ ఆడుతున్నడు. వాళ్ళను గూడ పనికి బోవద్దంటవా ఎట్లా కాకీ?" హర్యానాయక్ కసిరాడు.

"నువ్వుండు హర్యా! నాకు తెల్వక అడుగుత పెద్దవ్వా! బయటకు తిరగకుండా ప్రపంచం తెలవకుండా పెంచితే రేపు ఎట్ల బతుకుతడని అనుకుంటున్నవ్?" బోజ్యానాయక్

"నిజమే కొడుకా! కానీ మీరుబోయి రెండుమూడు దినాల వరకు రారు. నాకేమో ఆడ ఎట్లున్నారో ఏమి దిన్నరో? అని పాణం కలకలమంటది."

"ఇది బాగానే వున్నది పెద్దవ్వో! మేము పోయేదే పెండ్లిళ్ళ తినేటోళ్ళకు వడ్డిస్తానికి. అక్కడ మాకు తిండికేమి లోటు లేదు. నువ్వేమి పరేషాన్ గాకు!" అన్నాడు.

"పెండ్లికి వచ్చినోల్లు ఏది గావాల్నంటే అదే దినొచ్చు కాకీ, ఉన్నోల్ల పెళ్ళంటే మాటలా! ఒక దిక్కు టిపెన్లంటారు. ఇంకో దిక్కు పండ్లంటరు, కక్కలు, ముక్కలు, డ్రింకులు, ఐస్ క్రీములు, బిర్యానీలు ,రొట్టెలు, కూరలు పండ్లు, చాట్లు.. ఎన్ని తీర్లుంటయో తెలుసా!" రాంసింగ్ మొదలు పెట్టగానే ఝాంకి చుట్టూచేరి మిగితా వాళ్ళంతా పోటీలు పడుతూ.. పెళ్ళిళ్ళ క్యాటరింగ్ ముచ్చట్లు చెప్పడం మొదలుపెట్టారు.

"అరె ఆడ ఎన్నితీర్లు పెట్టినా, ఎంతెంత పెట్టినా ఎవ్వళ్ళయినా ఎంత దింటర్రా బొత్తకు పట్టినంత. గంతే కదా!" ఒక పెద్దామె అన్నది. అందరూ గలాగలా నవ్వుకున్నారు.

"పంటల్లేని ఎండాకాలం పనులు దొరుకుతలేవని రంధిబడకు సావిత్రత్తా! కొడుకును నీ దగ్గరనే బెట్టుకోవాలని ఝాంకి పెద్దవ్వ లెక్క సూడకు. బయటకు పోతే చేసుకున్నోడికి చేసుకున్నన్ని పనులు. బాగా సంపాదించి బిల్డింగులు కట్టుకోలేకున్నా.. తిండికి బట్టకు ఎల్లెటట్టు ఎట్లనో ఒకట్ల బతుకచ్చు."

బోజ్యానాయక్ ఏమి చెప్పినా కళ్ళప్పగించి చూస్తూ వింటూంటారు అక్కడి కుర్రకారంతా. ఎక్కడివాడో ఇక్కడికి వచ్చి అందరినీ కలుపుకుంటూ అందరికోసం తాపత్రయ పడుతుంటాడు. అందరికీ ఏదో సహాయపడాలని చూస్తూ వుంటాడు.

భర్త చనిపోయాక కొడుకే ప్రపంచంగా బ్రతుకుతున్నదేమో ఝాంకి.. రాంసింగ్ వాళ్ళు క్యాటరింగ్ పనులకు బయలుదేరుతున్న ప్రతిసారీ బోలెడన్ని జాగ్రత్తలు చెబుతూ.. వాళ్ళ వెనుకే చాలా దూరం నడిచి వెళ్తుంటుంది. ఇక పగటి రైలుకు వెళ్తే తాను కూడా స్టేషన్ వరకు నడిచి వెళ్తుంటుంది. ఆ రోజూ అట్లాగే మధ్యాహ్నం వాళ్ళను రైలు ఎక్కించి..

"ఒకల్లకు నలుగురు చేరింర్రంటే మీ జోష్‌లో మీరుంటరు. ఏం జేస్తున్నా ఇంటికాడ మీకోసం ఎదురు చూసుకుంట, మీరే ప్రాణంగా బతికేటోల్లుంటరని మాత్రం మరవకండి." అని చెప్పింది.

# బొ్రాయి

"మొగుడెంత మంచిగ జూసుకున్నా అత్త అమ్మోరంత మంచిదైనా.. అమ్మ నాయనలను మరచిపోయి బతకగల్గుతమా? ఇగ ఇప్పుడన్నా తల్లిగారింటికి పోకపోతే ఎట్ల?" కేవళ్యా గుండెల్లో గుబులు మొయిలు కమ్మినట్టయ్యింది. కన్నుల కవాటాలు తెరుచుకున్నాయి. చిరుజల్లులు జలజలా రాలసాగాయి. చెంబుతీసుకుని వాకిట్లో కల్లాపి జల్లుతుంటే చెంపలపైన కన్నీళ్ళు కూడా రాలి పడుతున్నాయి.

'మల్లె చెట్టును జూస్తే చెల్లె జుట్టు గుర్తుకు వస్తున్నది. బడికి బోయె చెల్లెలికి కనకాంబరాలు, సన్నజాజులు, మల్లెపూలు.. ఏ కాలానికి ఏవి పూస్తే.. అవి కోసి మాలలు అల్లి, బిర్రుగ రెండు జడలల్లి తలలో పూలు పెట్టి పంపేదాన్ని..'

'ఆరేసి వున్న మగని జీనుప్యాంటు చూస్తుంటే.. 'అక్కా నా కొక్క జీనుపాంటు కొనిపెట్టక్కా!' అని అడిగే తమ్ముడి ముఖం గుర్తుకొస్తున్నది. మూలనున్న అరకజూస్తే.. దాన్ని మోసే నాయిన భుజాలు గుర్తుకొస్తున్నాయి. గ్యాస్‌పొయ్యి జూస్తుంటే.. కట్టెల పొయ్యి పొగల మధ్య ఎర్రబారే అమ్మ ముఖం గుర్తుకొస్తున్నది. ఏటికి యాడాదయ్యింది వాళ్ళను జూసీ.. ఇదిగో ఇప్పుడు బొ్రాయి పుణ్యమా అని యెట్లన్న జేసి పోక తప్పదని ప్రయాణమౌతున్నం కానీ.. రానుపోను వెయ్యి పదేనొందల రూపాయలన్నా అయితయి. ఎట్ల బోదును దేవుడా?' అనుకుంటున్న ఆమెకు మనసు మనసులో లేదు.

"ఏంది పిల్లా గట్లున్నవు? ముఖం సిన్నగ బెట్టుకుని గట్ల గూసుండుడు గాదు. ఏదైనా ఉపాయము జెయ్యాలె గానీ!" కోడల్ని గదమాయించింది సువాలి.

"ఏం ఉపాయం చేస్త అత్తమ్మా! బొ్రాయికి బోకుంటే మూడేళ్ళు తల్లి గారింటికి బోకూడదంట. ఏడ మైబాదు? ఏడ దమ్మపేట?" అంతదాక ఉగ్గబట్టుకున్న దుఃఖం పెల్లుబికి గొల్లుమన్నది.

"అవు మల్ల. అందరికీ ఉండూరులోనే మగడు దొరుకుతాడు మల్ల. మైబాద ఒగ దూరమా! బొంబాయిల పిల్లనిచ్చినోళ్ళు గూడ వున్నరు. ఎట్ల బోవుడో గది జూడాలేగానీ! ఏడుసుకుంట గూసుంటే పనులయితయా?"

కసిరిందే గానీ, 'బొడ్రాయికి ఆడిపిల్లలు పుట్టింటికి బోవాల. అంచన తప్పకూడదు. కానీ కోడల్ని పుట్టింటికి యెట్లా పంపాలా?' అని ఆమె మనసులో ఒకటే ఆరాటం.

"ఏం జెప్పాలె అత్తమ్మా! నీకు దెల్వనిదేమున్నది. పనికిబోయి జమ జేసిన ఐదునూర్లు దీస్కపోయి రామ్రెడ్డి సార్‌కు వడ్డీ గట్టిండు. కిందటి నెల పిల్లగానికి బాగలేక ఆరువందలు ఒడిసిపోయే. పోయనవారం బండి టైరు మార్చాల్నని వెయ్యి రూపాయలు ఖతం జేసే. ఇప్పుడు సుత తల్లి గారింటికి బోకుంటే ఎట్ల?" మళ్ళీ ఏడవసాగింది కేవళ్యా.

"ఊకో కేవళ్యా! మొదాలు పిల్లగాళ్ళకు అన్నం బెట్టు. ఇంకా మూడుదినాలకు గదా పొయ్యేది. రంధిపడకు. అన్నింటికిగా భగమంతుడున్నడు."

"అవు. అన్నింటికీ గా భగమంతుడే వున్నడు. ఏడాది నుండి వాళ్ళను చూడాల్నని మనాదిగున్నదంటే ఎవ్వలన్న ఇన్నరా! ఇప్పుడు ఊర్లె బొడ్రాయి ఏస్తున్నారు. ఇగ నన్నూ, నా పిల్లలనూ.. గా అమ్మతల్లే అమ్మ గారింటికి పంపాలే!" కళ్ళు తుడుచుకుంటూ వంటింట్లోకి వెళ్ళింది.

❊ ❊ ❊

"ఏమయ్యా ఇన్నావా! ఊర్లే బొడ్రాయి ఏస్తున్నారంట గదా!" బిక్కు తండాలో నివసిస్తున్న కేవళ్యా తల్లి భద్రి అడిగింది.

"అవు మంచిదే కదా. ఊర్లె ఏది కలిసస్తల్లేదు. బొడ్రాయి చెక్కుమని నంద్యాకు జెప్పింద్రు. వట్టప్పుడు ఎవరు ఎట్లున్నా.. లాలుతండా, జక్కుల తండా, కోక్యాతండా, బిక్కూతండా అందరూ ఒగకాడా గూడి.. పూజలు జేస్తరు. మంచిగ అందరిండ్లల్ల అక్క చెల్లెళ్ళందరూ పుట్టింటికి వస్తరు" కేవళ్యా తండ్రి సీత్యా అన్నాడు.

"అవునయ్యా! పుట్టింటికి ఆడబిడ్డలస్తరు. మన ఆడపిల్లలు కూడా అస్తరు. అంత మంచిగనే వున్నది. వచ్చిన ఆడపిల్లలందరికీ బట్టలు బెట్టి మర్యాదజెయ్యాలె. కండ్లముందు ఎంత కర్సు కనబడుతున్నదో జూసినావా?"

"చేసేదేముంది? మనకొక్కరికే కాదుగదా.. అందరింటి ముచ్చట ఇదేకదా! ముత్యాలమ్మ బోనాలు ఎత్తుకుపోవాలె. ఊరోళ్ళంతా మనిషికింత ఏసుకుని కర్సువెడతరు. కర్సుల భాగం బంచుకోవాలెగానీ, అన్నీ అమ్మతల్లే జూసుకుంటది తియి."

"గది సరేగానీ.. వరంగల్‌కి ఫోన్ చేసి దీప్లాకు జెప్పి పంపినావా? అది

# దశ్మి

తెల్లారినట్టు తెలుస్తున్నా.. ఎప్పుడో మెలకువ వచ్చినా.. రెప్పలు మూసుకునే వున్నాడు విరాట్. అక్కడ అందమయిన కలనొకటి భద్రపరుచుకుంటున్నాడు. అతన్ని వివశుణ్ణి చేస్తూ.. ఆమె పురివిప్పిన మయూరిలా ఆడుతున్నది. రెప్పలు అల్లార్చి చూస్తున్న ఆమె నయనాలు కూడా మయురాల్లాగే ఉన్నాయి. రాగానికి తగ్గట్టుగా వడివడి అడుగుల ఆమె నాట్యం, ఆమె కంఠం, ఆమె కదలికలు, ఆ కులుకులూ అన్నీ పికముల చలనములే..

కనులు తెరిస్తే అదే వేగపు కులుకులతో వెళ్ళిపోతుందేమో అని భయం. విరాట్ భ్రమ కానీ, కనులు తెరిచి కూడా పదిమందిలో కూడా ఆమెనే దర్శిస్తున్నాడు..

"ఒరే నీ వెర్రిగానీ! ఇవ్వాళా రేపూ.. అమ్మాయిందరూ ఇట్లా చురుకుగానే వుంటున్నారు. ఆడుతున్నారు, పాడుతున్నారు. ఎదో దివినుండి నీ కోసమే ఓ కిన్నెర దిగి వచ్చినట్లు ఏమిటా పలవరింతలు? అయినా ఆ కాలేజ్‌లో అంతమంది అదే నృత్యం చేశారు. ఇంచుమించూ అందరూ అంతే అందంగా వున్నారు. ఆ అమ్మాయి మాత్రమే నీకు ప్రత్యేకంగా నచ్చడం కాస్త ఆశ్చర్యమే!"

"ఒరే వెర్రివాడా! ఎప్పుడు ఎవరికి.. ఎవరితో రాసి వుంటే, వారికి వీరూ, వీరికి వారూ.. ప్రత్యేకంగా కనపడతారు. వీడికి ఆ అమ్మాయికి రాసిపెట్టి వుంటే మళ్ళీ ఎక్కడో ఎప్పుడో కనపడుతుందిలే!"

వేదాంతిలా మరో మిత్రుడు అంటుంటే అందరూ నవ్వులు చిందించారు.

* * *

"హలో మా!"

"ఏంటి నాన్నా! హైదరాబాద్‌కి రావడం లేదా?"

"లేదమ్మా! నేనూ, శ్యామ్ పాల్వంచకు బయలుదేరాం. వాళ్ళింట్లో

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Jammi+Pulu**

* * *